

ఫ్రీజాబ్ ఎలర్ట్స్ .కామ్ – వీక్లీ పి.డి.ఎఫ్
అన్ని పోటీ పరీక్షల కరెంట్ ఎఫైర్స్ లో ముందడుగు
కరెంట్ ఎఫైర్స్
క్విజ్
NEWS
BOOKS
DOCS
NOTES
WWW.FREEJOBALERT.COM

## అంతర్జాతీయం

### అర్జెంటీనా ఉపాధ్యక్షురాలుతో ఉపరాష్ట్రపతి భేటీ

అర్జెంటీనా ఉపాధ్యక్షురాలు గాబ్రియేలా మిషెట్టితో భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఢిల్లీలో సమావేశం అయినారు. భారత్-అర్జెంటీనా మధ్య సహకారాన్ని వ్యూహాత్మకంగా భాగస్వామ్యం ద్వారా మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.

### వరల్డ్ వైడ్ వెబ్‌కు 30 సం||లు

వరల్డ్ వైడ్ వెబ్ (WWW)కు 30 సంవత్సరాలు నిండాయి. 1989 మార్చి 12న టీమ్ బెర్నర్స్ లీ దీనిని కనుగొన్నారు. మానవాళి కోసం వరల్డ్ వైడ్ వెబ్‌ను ఉన్నతంగా మార్చాలని పిలుపునిచ్చారు.

### యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వీసా

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE) దీర్ఘకాలిక వీసాను ప్రకటించింది. నిపుణులు, వ్యవస్థాపకులు మరియు అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు 10 సం||రాల వరకు రాజ్యంలో నివసించడానికి అనుమతిస్తుంది.

### కోతిపై క్లోనింగ్ చేసిన చైనా శాస్త్రవేత్తలు

జన్యు ఎడిటింగ్ విధానం ద్వారా పుట్టిన ఒక కోతిని క్లోన్ చేసిన చైనా శాస్త్రవేత్తలు అయిదు రూపాలను సృష్టించారు. మానవ జీవ గడియారంలో లోపాలు ఉండేలా జన్యు ఎడిటింగ్‌తో ఒక కోతిని తమ శాస్త్రవేత్తలు రూపొందించారని చైనా అధికారిక వార్తా సంస్థ జన్హువా పేర్కొంది.

### ఇథియోపియాలో కూలిన విమానం

ఇథియోపియాలో జరిగిన విమాన ప్రమాదంలో 157 మంది మరణించారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇథియోపియాన్ ఎయిర్‌లైన్స్ (EA)కు చెందిన బోయింగ్ 737-8మాక్స్ విమానం దేశ రాజధాని అడిస్ అబాబా లోని అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయలుదేరింది. అడిస్ అబాబాకు దక్షిణాన సుమారు 50 కిలోమీటర్ల దూరంలో బిషోఫ్తు పట్టణ సమీపంలో హెజెరె ప్రాంతంలో విమానం కుప్పకూలింది.

### ఫ్రాన్స్ స్కూళ్లలో స్మార్ట్ ఫోన్‌పై నిషేధం

ప్యారిస్‌లో స్మార్ట్ ఫోన్‌లు చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ళ వరకు ప్రతిఒక్కరూ ఫోన్లకు బానిసలు అయినారు. 15 సం||లోపు పిల్లలు స్కూళ్లలో స్మార్ట్ ఫోన్‌లు వాడకూడదు అని నిషేధించింది. ప్రపంచంలో తొలిసారిగా స్కూళ్లలో స్మార్ట్ ఫోన్‌లను నిషేధించిన దేశంగా ఫ్రాన్స్ రికార్డు సృష్టించింది.

### చైనా రైలు ప్రాజెక్టును రద్దు చేసిన మలేషియా

చైనా తోడ్పాటుతో దాదాపు 20 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన రైలు ప్రాజెక్టును మలేషియా ప్రభుత్వం రద్దు చేసింది. మలేషియాలోని ఈస్ట్‌కోస్ట్ రైల్ ప్రాజెక్టును మలేషియా ప్రభుత్వం రద్దుచేసింది.

### శాంతి ఒప్పంద విధివిధానాలకు అమెరికా, తాలిబన్ల అంగీకారం

గత 17 సం||లుగా ఆఫ్ఘనిస్తాన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే రీతిలో శాంతి ఒప్పందానికి విధివిధానాలు రూపొందాయి. ఈమేరకు అమెరికాకు, తాలిబన్లకు మధ్య అంగీకారం కుదిరింది. దీనికి బదులుగా అమెరికా అమెరికా ఆఫ్ఘనిస్తాన్ నుంచి సైనిక బలగాలను ఉపసంహరించుకోవాలి.

### అత్యుత్తమ పరిశుభ్ర నగరంగా ఇండోర్ - 2019[i]

దేశంలోనే అత్యుత్తమ పరిశుభ్ర నగరంగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ వరుసగా మూడోసారి నిలిచింది. ఈ జాబితాలో ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన అంబికాపూర్ రెండోస్థానం, కర్ణాటకకు చెందిన మైసూర్ మూడో స్థానం పొందాయి.

## ఇండియా & వరల్డ్

### బోయింగ్ 737 మాక్స్‌పై నిషేధం

బోయింగ్ 737 మాక్స్ విమానాలపై భారత్, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాలు నిషేధం విధించాయి. ఇథియోపియా విమాన ప్రమాదం నేపథ్యంలో ప్రయాణీకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు.

### ఇండియా - బంగ్లాదేశ్ జాయింట్ ప్రాజెక్టు

ఇండియా-బంగ్లాదేశ్ దేశాలు 4 జాయింట్ ప్రాజెక్టులు ప్రారంభించాయి. ఈ ప్రాజెక్టులపై ప్రధానమంత్రి మోదీ మరియు షేక్ హసీనా నిర్ణయం తీసుకున్నారు.

### భారతదేశం, ఒమన్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు

భారతదేశం, ఒమన్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ప్రారంభం అయినాయి. ఈ సంబంధాలు ఇరుదేశాల మధ్య మూడవ ఎడిషన్ సంబంధాలు అని అధికార వర్గాలు తెలియజేశాయి.

*Download Telugu Daily PDF from*: http://www.freejobalert.com/dailypdftelugu

## చైనాలో భారత్ మూడో IT కారిడార్

భారత్, చైనా కంపెనీలు భాగస్వామ్యాలు కుదుర్చుకోవడం సులభతరం చేసేందుకు వీలుగా చైనాలో భారత్ మూడో IT కారిడార్‌ను ప్రారంభించింది. IT కారిడార్ అభివృద్ధికి జియాంగ్జు ప్రావిన్సులోని సుగ్జూ నగరంతో IT పరిశ్రమ సంఘం నాస్‌కామ్ ఒప్పందం కుదుర్చుకుంది.

# జాతీయం

## ప్రజాశాంతి పార్టీకే హెలికాప్టర్ గుర్తు

ప్రజాశాంతి పార్టీకే హెలికాప్టర్ గుర్తును కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించింది. హెలికాప్టర్ గుర్తు ఫ్యాన్ గుర్తును పోలి ఉన్నందున దానిని నిలిపివేయాలని వైకాపా నేతలు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. కానీ అంతిమంగా ఎన్నికల సంఘం ప్రజాశాంతి పార్టీకే హెలికాప్టర్ గుర్తును కేటాయించింది. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు KA పాల్.

## తీర ప్రాంతంలో సీ విజిల్ నౌకాదళ విన్యాసాలు

భారతదేశంలో 7516 కి||మీ తీరం పొడవునా "సీ విజిల్" పేరుతో భారత నౌకాదళం భారీ విన్యాసాలు చేసింది. దీనిలో 150 నౌకలు, 40 విమానాలు పాల్గొన్నాయి.

## డిజిటల్ నాగరికతలో భారత్‌కు 7వ స్థానం

డిజిటల్ నాగరికతలో భారత్ 7వ స్థానంలో నిలిచిందని మైక్రో సాఫ్ట్ వెల్లడించింది. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ 3వ డిజిటల్ సివిలిటీ ఇండెక్స్‌ను విడుదల చేసింది.

## 2050 నాటికి నగర జనాభాలో భారత్‌దే మొదటి స్థానం

2050 నాటికి ప్రపంచంలోనే నగర జనాభాలో దాదాపు 35% మంది ఒక్క భారత్, చైనా, నైజీరియాలోనే ఉంటారని UNO ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం (UNDESA) తాజాగా అంచనా వేసింది. పట్టనాల పరివర్తన భారత్‌లో శరవేగంగా విస్తరించడం, నగరాల్లో పెట్టుబడులు పెరగటం దీనికి ప్రధాన కారణం.

## కుప్ప కూలిన మిగ్-21 యుద్ధ విమానం

భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానం మిగ్-21 రాజస్థాన్‌లోని బీకానేర్ జిల్లాలో ప్రమాదవశాత్తు కుప్పకూలింది. బీకానేర్ నగరానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న శోభా సరీకి ప్రాంతంలో కుప్పకూలింది.

## రూ. 20 నాణాన్ని ఆవిష్కరించిన ప్రధాని

న్యూఢిల్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 20 రూపాయల నాణాన్ని ఆవిష్కరించారు. వృత్తాకారంలో కనిపించే ఈ నాణేనికి 12 భుజాలు ఉంటాయి. దేశంలోని వ్యవసాయ రంగం ఆధిక్యతను ప్రతిబింబించేలా నాణెంపై ధాన్యం గింజలు ముద్రించారు. ఈ నాణెం బరువు 8.54 గ్రాములు ఉండగా చుట్టుకొలత 27 మిల్లీ మీటర్లు.

# ఇతర రాష్ట్రాలు

## గుజరాత్‌లో హరప్పా శ్మశాన వాటిక

గుజరాత్‌లో పురావస్తు శాస్త్రవేత్తల కృషి ఫలించింది. కచ్ జిల్లాలోని ఖటియా గ్రామంలో రెండు నెలలుగా చేపడుతున్న త్రవ్వకాల్లో సుమారు 4600 - 5200 సం||రాల క్రిందటి శ్మశానవాటిక వెలుగు చూసింది.

## తిరుచిరాపల్లిలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్

తమిళనాడులోని తిరుచిరాపల్లిలో రక్షణశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తమిళనాడు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రారంభించారు. ఈ కారిడార్ ప్రారంభోత్సవం సందర్భంగా రూ. 3,058 కోట్ల పైచిలుకు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకువచ్చాయి.

## CNG వాహనాల వినియోగంలో ఢిల్లీ అగ్రస్థానం

కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (CNG) వాహనాలను వినియోగించడంలో ఢిల్లీ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. మహారాష్ట్ర రెండోస్థానం, గుజరాత్ మూడవ స్థానంలో ఉన్నవి.

## 7 విడతల్లో 17వ లోక్‌సభ ఎన్నికలు

భారతదేశంలో 17వ లోక్‌సభ ఎన్నికలు 7 విడతల్లో జరుగుతాయి. అవి ఏప్రిల్ 11, 18, 23, 29, మే 6, 12, 19 తేదీలలో జరుగుతాయి. అదేవిధంగా లోక్ సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిషా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. మే 23వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## జల అమృత పథకం

కర్ణాటక ప్రభుత్వం జల అమృత పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం యొక్క లక్ష్యం కరువు ప్రాంతాలలో మేజర్ నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం. ఈ పథకానికి 500 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.

## ఆగ్రా మెట్రో రైలు ప్రాజెక్టుకు శంకుస్థాపన

ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రా మెట్రో ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. అలాగే లక్నో ఉత్తర-దక్షిణ కారిడార్ మెట్రో సేవలను ప్రారంభించిన ఆయన వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయం అప్రోచ్ రోడ్డు సుందరీకరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

# తెలంగాణ అంశాలు

## తెలంగాణకు ఇండియన్ స్టాండర్డ్స్ అవార్డు

తెలంగాణ విద్యుత్ తనిఖీ శాఖకు ప్రతిష్టాత్మక బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అవార్డు లభించింది. టిఎస్ఐ పాస్ ద్వారా సకాలంలో విద్యుత్ కనెక్షన్లను జారీ చేసినందుకుగాను ఈ అవార్డు దక్కింది.

## రామగుండం విద్యుత్‌లో తెలంగాణకు 85 శాతం

రామగుండంలో నిర్మిస్తున్న 4 వేల మెగావాట్ల సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 85% తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించింది. విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌లో చెప్పిన హామీ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు.

## హైదరాబాద్‌లో ఒలెక్ట్రా బస్ ప్లాంట్

హైదరాబాద్‌లో ఒలెక్ట్రా గ్రీన్ టెక్ ఎలక్ట్రిక్ బస్సుల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలియజేసింది.

## తెలంగాణ కోలాటంకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన సామూహిక మహిళా కోలాటం ప్రదర్శనకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 74 మందితో సామూహిక కోలాటం నిర్వహించారు.

## మిగులు నిధులు తెరాసకే అధికం

దేశంలో అత్యధిక మిగులు ఆదాయం ఉన్న రాజకీయ పార్టీగా తెలంగాణ రాష్ట్ర సమితి (తెరాస) గుర్తింపు పొందింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి దేశంలోని 37 ప్రాంతీయ పార్టీలు సమర్పించిన ఆదాయ వ్యయాలపై ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ జరిపిన విశ్లేషణలో ఈ విషయం వెల్లడైయింది. వచ్చిన ఆదాయంలో ఎక్కువగా ఖర్చు చేసిన తొలి మూడు పార్టీల్లో ఒకటిగా తెదేపా నిలిచింది. ఆదాయానికి మించి వ్యయం చేసిన పార్టీగా వైకాపా నిలిచింది.

# ఆంధ్రప్రదేశ్ అంశాలు

## ITBP 53వ బెటాలియన్ ప్రారంభం

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా కలికిరి సమీపంలో ఏర్పాటైన ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ (ITBP) 53వ బెటాలియన్ కేంద్రాన్ని కేంద్ర హోం శాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అలాగే దేశంలో వివిధ ప్రాంతాల్లో రూ. 1,095 కోట్లతో నిర్మించిన కేంద్రాలను ప్రారంభించారు.

# క్రీడలు

## GB బాక్సింగ్ టోర్నీలో భారత్‌కు స్వర్ణం

మూడో అంతర్జాతీయ టోర్నమెంట్ GB బాక్సింగ్ టోర్నీలో భారత్‌కు ఒక స్వర్ణం, నాలుగు రజతాలు, రెండు కాంస్య పతకాలు కలిపి మొత్తం 7 పతకాలు లభించాయి. ఫిన్లాండ్ రాజధాని హెల్సింకీలో ఈ టోర్నీ ముగిసింది.

## 2022వ సం||లో 19వ ఆసియా క్రీడలు

2022 సం||లో చైనా దేశంలో 19వ ఆసియా క్రీడలు జరుగుతాయి. ఈ క్రీడల్లో క్రికెట్‌ను కూడా చేర్చారు. 2010, 2014, 2018 సం||లలో జరిగిన ఆసియా క్రీడల్లో క్రికెట్‌ను తొలగించారు.

# ఎకానమీ

## GST వార్షిక రిటర్న్ల గడువు పొడిగింపు

2017-18 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రిటర్న్ల గడువును ప్రభుత్వం పొడిగించింది. జూన్ 30 (2019) వరకు రిటర్న్లు దాఖలు చేసేందుకు వీలు కల్పించింది.

## గ్రాట్యుటీ పన్ను మినహాయింపు పరిమితి రెట్టింపు

ఆదాయపు పన్ను చట్టం - 1961 సెక్షన్ 10 (10) (iii) ప్రకారం గ్రాట్యుటీపై ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని ఆర్థిక శాఖ రెట్టింపు చేసిందని కార్మిక మంత్రి తెలియజేశారు. ఇప్పటివరకు రూ. 10 లక్షలపై గ్రాట్యుటీపై ఆదాయపన్ను భారం పడుతుండగా ఇకపై రూ.20 లక్షల వరకు ఈ పరిమితి పెరిగింది.

## ప్రపంచ GDP 3.3 శాతానికి తగ్గింపు

OECD : 2019 సంవత్సరానికి ప్రపంచ GDP వృద్ధి అంచనాలను ఆర్థిక సహకార - అభివృద్ధి సంస్థ (OECD) 2018 నవంబరులో పేర్కొన్న 3.5 శాతం నుండి 3.3 శాతానికి తగ్గించింది. వాణిజ్య ఉద్రిక్తతలు, రాజకీయ అనిశ్చిత పరిస్థితులు బ్రెగ్జిట్ తదితర అంశాలు ప్రపంచ వృద్ధిపై ప్రభావం చూపిస్తున్నాయని ఈ సందర్భంగా OECD పేర్కొంది.

## సైన్స్ & టెక్నాలజీ

### పినాక రాకెట్ పరీక్ష విజయవంతం

స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన గైడెడ్ రాకెట్ వ్యవస్థ పినాక ను భారత్ విజయవతంగా పరీక్షించింది. రాజస్తాన్‌లోని పోఖ్రాన్‌లో ఈ పరీక్ష జరిపినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిని హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ అభివృద్ధి చేసింది.

## సమావేశాలు

### వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్

7వ వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్ దుబాయ్‌లో జరిగింది. ఈ సమ్మిట్‌కు 4000 మంది ప్రతినిధులు, 140 దేశాల నుండి దేశాధినేతలు హాజరయినారు. ఈ సమ్మిట్ యొక్క ప్రధాన విధి "Shape The Future Generation Of Governments".

### 4వ అగ్రి లీడర్‌షిప్ సమ్మిట్-2019

4వ అగ్రి లీడర్‌షిప్ సమ్మిట్-2019 హర్యానాలో జరిగింది. కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి రాధా మోహన్‌సింగ్ ఈ సమ్మిట్‌ను ప్రారంభించారు. దీని థీమ్ "EntrEprenureship & Agri Buisness : Agri Allied - A Promising Sector and Agri Service - Direct Marketing".

### 4వ ఇండియా-ASEAN Expo సమ్మిట్

4వ ఇండియా -ASEAN Expo సమ్మిట్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమ్మిట్‌లో తూర్పు ఈస్ట్ విధానంపై చర్చించారు.

### పాక్ సెనేట్ సమావేశానికి హిందూ మహిళా సారధ్యం

పాకిస్తాన్ తొలి హిందూ మహిళా సెనేటర్ కృష్ణకుమారి కోహ్లి పార్లమెంట్ సమావేశానికి సారధ్యం వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఆమెకే నాటి సమావేశానికి సారధ్యం బాధ్యతలు అప్పగించాలని సెనేట్ ఛైర్మన్ నిర్ణయించినట్లు సెనేటర్ ఫైజల్ జావేద్ అన్నారు.

### పరాగ్వే అధ్యక్షుడితో ఉపరాష్ట్రపతి సమావేశం

పరాగ్వే అధ్యక్షుడు మారియో అబ్డో బెనిటెజ్‌తో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సమావేశం అయినారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ 150వ జయంత్యుత్సవాలను పురస్కరించుకొని బెనిటెజ్‌తో కలిసి స్మారక తపాలా బిళ్ల విడుదల చేశారు.

## అవార్డులు

### 96 మందికి ఇస్రో పురస్కారాల ప్రధానం

భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టే వివిధ ప్రాజెక్టుల్లో విలువ ఆధారిత సేవలు అందించిన 96 మందికి ఇస్రో పురస్కారాలు ప్రధానం చేసింది. బెంగుళూరులోని అంతరిక్ష భవన్‌లో ఇస్రో మాజీ అధ్యక్షుడు డాక్టర్ కె.కస్తూరి రంగన్, ప్రస్తుత అధ్యక్షుడు డాక్టర్ శివన్ ఈ పురస్కారాలు ప్రధానం చేశారు.

### అమర రాజాకు CII పురస్కారం

మానవ వనరుల అభివృద్ధి, నిర్వహణలో విశేష ప్రతిభ కనబర్చినందుకు CII నేషనల్ హెచ్.ఆర్. ఎక్సలెన్స్ అవార్డును అమర రాజా బ్యాటరీస్ దక్కించుకుంది. 2019 సం||నికి గాను ఈ పురస్కారాన్ని అందజేశారు.

### ప్రజాపతి త్రివేదికి హ్యారీ హాట్రీ అవార్డు

లండన్‌లోని కామన్వెల్త్ సెక్రటేరియట్‌లో సీనియర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న భారతీయుడు ప్రజాపతి త్రివేదికి ప్రతిష్ఠాత్మక హ్యారీ హాట్రీ డిస్టింగ్విష్డ్ పర్ఫార్మెన్స్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీస్ అవార్డు - 2019 సం|| లభించింది. అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగిన కార్యక్రమంలో సెంటర్ ఫర్ అకౌంటబిలిటీ అండ్ పర్ఫార్మెన్స్, అమెరికన్ సొసైటీ ఫర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లు ఈ అవార్డును ప్రజాపతికి ప్రధానం చేశాయి.

### సింగరేణికి ఇండియాస్ బెస్ట్ కంపెనీ అవార్డు

సింగరేణి సంస్థకు ఇండియాస్ బెస్ట్ కంపెనీ అవార్డు-2018 లభించింది. ఈ అవార్డును ముంబైలో అందజేశారు. ఈ అవార్డును అమెరికాకు చెందిన బహుళజాతి వాణిజ్య వ్యాపార సంప్రదింపుల సంస్థ అందజేస్తుంది.

## 91వ ఆస్కార్ అవార్డులు - 2019

91వ వార్షిక అకాడమీ అవార్డుల (2019 ఆస్కార్ అవార్డులు) ప్రధానోత్సవం ఫిబ్రవరి 2019 సంవత్సరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరిగింది. వ్యాఖ్యాత లేకుండా ఈ ఉత్సవం జరగడం విశేషం. 1989 తర్వాత వ్యాఖ్యాత లేకుండా ఆస్కార్ అవార్డుల ఉత్సవం జరగడం ఇది రెండవసారి. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ సంస్థ ప్రతి సంవత్సరం ఈ అవార్డులను ప్రధానం చేస్తుంది. 2019వ సంవత్సరానికి ఆస్కార్ ఉత్తమ చిత్రం పురస్కారాన్ని గ్రీన్ బుక్ కైవసం చేసుకుంది. ఓ యధార్థ సంఘటన ఆధారంగా పీటర్ ఫర్రెల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. 1962వ సం|| నల్లజాతీయుడైన జాజ్ సంగీత కళాకారుడు డాన్ షిర్లీ బౌన్సర్‌గా పనిచేసే ఫ్రాంక్‌ను తన కారు డ్రైవర్‌గా నియమించుకొని అమెరికాలో చేసిన పర్యటన ఈ చిత్రానికి కథాంశం. 2019 సం||నికి బొహెమియన్ రప్సోడీ చిత్రం అత్యధికంగా నాలుగు ఆస్కార్ పురస్కారాలు కైవసం చేసుకుంది.

### ఆస్కార్ అవార్డుల విజేతల వివరాలు :

ఉత్తమ చిత్రం - గ్రీన్‌బుక్
ఉత్తమ విదేశీ భాషా చిత్రం - రోమా (మెక్సికో)
ఉత్తమ నటుడు - రమీ మాలెక్ (బొహెమియన్ రప్సోడీ)
ఉత్తమ నటి - ఒలీవియా కోల్‌మాన్ (ది ఫేవరెట్)
ఉత్తమ దర్శకుడు - అల్ఫోన్సో కువరన్ (రోమా)
ఉత్తమ సహాయ నటుడు - మహెర్శలా అలీ (గ్రీన్ బుక్)
ఉత్తమ సహాయ నటి - రెజీనా కింగ్ (ఇఫ్ బీల్ స్ట్రీట్ కుడ్ టాక్)

## రాధాదేవి, శాంతికి నారీ శక్తి పురస్కారం

TTD మహిళా క్షురకుల సంఘం అధ్యక్షురాలు కగ్గనపల్లి రాధాదేవి, ఇస్రో మహిళా శాస్త్రవేత్త మున్నుస్వామి శాంతిలకు నారీ శక్తి పురస్కారం లభించింది. మహిళాదినోత్సవం పురస్కరించుకొని ఢిల్లీలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను ప్రధానం చేశారు.

## ప్రతిష్టాత్మక లండన్ సీకెం పురస్కారం

కడప యోగి వేమన విశ్వవిద్యాలయం మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీ ఆచార్యులు ఎంవీ శంకర్‌కు ప్రతిష్టాత్మక రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ అందించే సీకెం (చార్టెడ్ కెమిస్ట్) పురస్కారం లభించింది. రాష్ట్రంలో సీకెం పురస్కారం అందుకున్న తొలి ఆచార్యుడుగా, పరిశోధకుడిగా ఆయన రికార్డు సృష్టించారు.

## ప్రియాంక దూబేకు చమేలీ దేవి జైన్ అవార్డు

ప్రముఖ పాత్రికేయురాలు, బిబిసి ఢిల్లీ బ్యూరో ద్విభాషా వ్యాఖ్యాత ప్రియాంక దూబే ప్రతిష్టాత్మక చమేలీ దేవి జైన్ అవార్డు - 2018 సంవత్సరానికి ఎంపికయ్యారు. ఈ అవార్డును ఢిల్లీలో ప్రధానం చేయనున్నారు.

## ఉపరాష్ట్రపతికి గౌరవ డాక్టరేట్

భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకి యూనివర్సిటీ డీస్ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఈ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న తొలి భారతీయుడిగా వెంకయ్యనాయుడు గుర్తింపు పొందారు. UNO ఆధ్వర్యంలో ఏర్పాటైన యూనివర్సిటీ ఆఫ్ పీస్ కార్యక్రమంలో ఈ డాక్టరేట్‌ను అందజేశారు.

## ముంబై విమానాశ్రయానికి అవార్డు

ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు ఎయిర్ పోర్టు కౌన్సిల్ ఇంటర్నేషనల్ నుంచి ఉత్తమ విమానాశ్రయ అవార్డు లభించింది. ఇండోనేషియాలోని బాలిలో 2019 సెప్టెంబరులో ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు.

# నియామకాలు

## మిజోరాం మొదటి లోకాయుక్త ఛైర్మన్ లాల్సాటా

మిజోరాం మొదటి లోకాయుక్త ఛైర్మన్‌గా సిలాల్సాటా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ రాష్ట్ర గవర్నర్ జగదీష్ ముకీ ఇతనిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

## యాక్సిస్ బ్యాంక్ ఛైర్మన్‌గా రాకేష్

యాక్సిస్ బ్యాంక్ కొత్త ఛైర్మన్‌గా రాకేష్ మఖీజ నియమితులయ్యారు. దీని ప్రధాన కార్యాలయం ముంబాయిలో ఉంది. ఈయన రాజీవ్ మిశ్రా స్థానంలో నియమితులయ్యారు.

## కుర్‌కురే ప్రచారకర్తగా సమంత

పెప్సీకో సంస్థకు చెందిన చిరుతిళ్ల బ్రాండ్ కుర్‌కురే మసాలా మంచ్ పేరుతో కొత్త ఉత్పత్తిని మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీన్ని నువ్వుల నూనెతో తయారు చేసినట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఉత్పత్తికి ప్రచారకర్తగా సీనియర్ నటి అక్కినేని సమంత వ్యవహరించనున్నట్లు సంస్థ పేర్కొంది.

## పాలస్తీనా ప్రధానమంత్రిగా మహ్మద్

Mohammad Shtayyeh పాలస్తీనా ప్రధానమంత్రిగా ఎన్నిక అయినారు. ప్రస్తుత పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్.

## రాష్ట్ర వినియోగదారుల కమీషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాద పరిష్కార కమీషన్ అధ్యక్షుడిగా సునీల్ చౌదరిని నియమించారు. ఈయన హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.

## జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ

జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ కార్యనిర్వాహఖ అధ్యకుడిగా జస్టిస్ బాబ్డే నియమితులయ్యారు. ఈయన జస్టిస్ AK.సిక్రి స్థానంలో నియమితులయ్యారు.

## ఆర్థికశాఖ కార్యదర్శిగా సుభాష్ చంద్ర గార్గ్

కేంద్ర ఆర్థికశాఖ నైతన కార్యదర్శిగా సుభాష్ చంద్ర గార్గ్‌ను నియమిస్తూ కేంద్ర నియామకాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. దీనితో అజయ్ నారాయణ్ ఝా స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

## UNDP అంబాసిడర్‌గా పద్మాలక్ష్మి

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) నూతన గుడ్‌విల్ అంబాసిడర్‌గా టెలివిజన్ రంగానికి చెందిన భారత సంతతి అమెరికన్, ప్రముఖ ఆహార నిపుణురాలైన పద్మాలక్ష్మి నియమితులయ్యారు. అసమానతలను రూపుమాపడం, వివక్షతను తొలగించటం, సాధికారత వంటి లక్ష్యాలను సాధించడానికి UNDP గుడ్‌విల్ అంబాసిడర్‌ను నియమిస్తుంది.

## హిందుస్తాన్ జింక్ ఛైర్మన్‌గా కిరణ్ అగర్వాల్

హిందుస్తాన్ జింక్ కంపెనీ ఛైర్మన్‌గా కిరణ్ అగర్వాల్ నియమితులయ్యారు. ఈమె అగ్నివేశ్ అగర్వాల్ స్థానంలో నియమితులయ్యారు. జింక్, లెడ్, వెండి లోహాలను ఉత్పత్తి చేస్తున్న హిందుస్తాన్ జింక్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం, 1 మిలియన్ టన్నులుగా ఉంది.

# రాజీనామాలు

## ఫిన్లాండ్ ప్రధాని రాజీనామా

తమ ప్రభుత్వం సామాజిక, ఆరోగ్యపరమైన సంస్కరణలను అమలు చేయడంలో విఫలమైందని పేర్కొంటూ ఫిన్లాండ్ దేశ ప్రధానమంత్రి జుహా సిపిలా తన పదవికి రాజీనామా చేశారు. అధ్యక్షుడు నినిస్టో దాన్ని ఆమోదించారు.

## మిజోరాం గవర్నర్ రాజశేఖరన్ రాజీనామా

మిజోరాం గవర్నర్ రాజశేఖరన్ తన పదవికి రాజీనామా చేశారు. అస్సాం గవర్నర్ జగదీష్ ముఖికి మిజోరాం గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

# మరణాలు

## సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి రామస్వామి కన్నుమూత

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కె.రామస్వామి హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఈయన 1998 సం|| జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యులుగా నియమితులై 2012వ సంవత్సరం వరకు ఆ పదవిలో కొనసాగారు.

# ఇతర సమాచారం

## స్టీఫెన్ హాకింగ్ నాణెం విడుదల

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ పేరిట బ్రిటన్ స్మారక నాణాలను విడుదల చేసింది. కృష్ణబిలాలపై హాకింగ్ పరిశోధనకుగాను వీటికి బ్లాక్ హోల్ కాయిన్స్‌గా నామకరణం చేసింది. వెండి, బంగారంతో తయారు చేసిన ఈ 50 పెన్స్ నాణేల ధరను 55,795 పౌండ్లుగా నిర్ణయించారు.

## అత్యధిక వయస్కురాలిగా కానే తనకా రికార్డు

ప్రపంచంలోనే అత్యధిక వయస్కురాలిగా జపాన్‌లోని ఫుకోకా ప్రాంతానికి చెందిన 116 సంవత్సరాల కానే తనకా గిన్నిస్ రికార్డు సాధించింది. ఈమె 1903 జనవరి 2న జన్మించారు.

## మహిళల నడకలో ప్రపంచ రికార్డు

మహిళల 50 కిలోమీటర్ల నడక విభాగంలో చైనాకు చెందిన లియు హాంగ్ ప్రపంచ రికార్డు సాధించింది. 50 కిలీమీటర్ల దూరాన్ని లియు హాంగ్ 3 గంటల 59 నిమిషాల 15 సెకన్లలో అధిగమించి విజేతగా నిలిచింది.

# పుస్తకాలు

## లిమ్కా బుక్స్‌లో మేఘా ఇంజనీరింగ్

మౌలిక రంగ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమ్కా బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్‌తోపాటు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. విద్యుత్ సబ్ స్టేషన్‌ను రికార్డు సమయంలో 7 నెలల లోపు నిర్మించడంతో సంస్థకు ఈ గౌరవం దక్కింది.

*Download Telugu Daily PDF from*: http://www.freejobalert.com/dailypdftelugu

## కమిటీలు

### సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ

సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ S.V.రమణ నియమితులయ్యారు. సుప్రీంకోర్టుకు వచ్చే కేసుల్లో పేదలకు అవసరమైన న్యాయ సాయం చేసే బాధ్యతను ఈ కమిటీ చూస్తుంది. ఈ పదవిలో సీనియర్ న్యాయమూర్తులను నియమిస్తారు.

### అయోధ్యపై సంప్రదింపుల కమిటీ నియామకం

అయోధ్యలోని రామజన్మభూమి బాబ్రీ మసీదు వివాదంలో సుప్రీంకోర్టు సంప్రదింపుల కమిటీని నియమించింది. ఈ కమిటీలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఫకీర్ మహ్మద్ ఇబ్రహీం ఖలీఫుల్లా అధ్యక్షతన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్, సీనియర్ న్యాయవాది శ్రీరాం పంచు సభ్యులుగా ఈ మధ్యవర్తిత్వ మండలి ఏర్పాటయింది. ఈమేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ ఎస్.ఏ.బోబ్డే, జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్.ఎ.నజీర్‌లతో కూడిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఆదేశాలిచ్చింది. ఈ చర్చలు కూడా అయోధ్యకు 7 కి||మీ దూరంలోని జిల్లా కేంద్రమైన ఫైజాబాద్‌లోనే జరగాలి అని పేర్కొంది. 8 వారాల్లో నివేదిక ఇవ్వాలని పేర్కొంది.

## డేస్ & డేట్స్

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారు. 1910వ సంవత్సరంలో అంతర్జాతీయ సోషలిస్టు ఉమెన్స్ కాన్ఫరెన్స్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## క్విజ్

### అంతర్జాతీయం

**1) అర్జెంటీనా ఉపాధ్యక్షురాలి పేరు ఏమిటి?**
(A) గాబ్రియేలా మిషెట్టి
(B) విశ్వానందరావు
(C) మరియోపియ
(D) ఏదీకాదు
Ans:A

**2) వరల్డ్ వైడ్ వెబ్‌ను ఎవరు కనుగొన్నారు?**
(A) బెర్నర్స్ లీ
(B) రమసోఫి
(C) రామ్‌లీలా
(D) ఏదీకాదు
Ans:A

**3) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE) దీర్ఘకాలిక వీసాను ఎన్ని సం||లు ఆ దేశంలో నివసించడానికి విడుదల చేసింది?**
(A) 20 సం||లు
(B) 40 సం||లు
(C) 5 సం||లు
(D) 10 సం||లు
Ans:D

**4) ఏదేశ శాస్త్రవేత్తలు కోతిపై క్లోనింగ్ చేశారు?**
(A) రష్యా
(B) నేపాల్
(C) పాకిస్తాన్
(D) చైనా
Ans:D

**5) ఇథియోపియాలో జరిగిన విమాన ప్రమాదంలో ఎంతమంది మరణించారు?**
(A) 167
(B) 150
(C) 157
(D) 160
Ans:C

6) ప్రపంచంలోనే తొలిసారిగా ఏదేశం స్కూళ్లలో స్మార్ట్ ఫోన్‌లను నిషేధించింది?
(A) జర్మనీ
(B) ఫ్రాన్స్
(C) స్వీడన్
(D) డెన్మార్క్
Ans:B

7) చైనా రైలు ప్రాజెక్టును రద్దు చేసిన దేశం ఏది?
(A) మలేషియా
(B) ఇండోనేషియా
(C) జర్మనీ
(D) ఇటలీ
Ans:A

8) ఏఏదేశాల మధ్య శాంతి ఒప్పంద విధి విధానాలు కుదిరాయి?
(A) అమెరికా
(B) ఆఫ్ఘనిస్తాన్
(C) A & B
(D) ఏదీకాదు
Ans:C

9) 2019 సంవత్సరానికి అత్యుత్తమ పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందినది ఏది?
(A) ఇండోర్
(B) వారణాసి
(C) కొచ్చిన్
(D) త్రివేండ్రం
Ans:A

## ఇండియా & వరల్డ్

1) బోయింగ్ 737 మాక్స్ విమానాలపై ఏఏ దేశాలు నిషేదం విధించాయి?
(A) భారత్
(B) బ్రిటన్
(C) ఫ్రాన్స్
(D) పైవన్నీ
Ans:D

2) ఇండియా-బంగ్లాదేశ్ దేశాల మధ్య ఎన్ని జాయింట్ ప్రాజెక్టులు ప్రారంభించారు?
(A) 3
(B) 5
(C) 4
(D) 8
Ans:C

3) మూడవ ఎడిషన్ ద్వైపాక్షిక సంబంధాలు ఏఏదేశాల మధ్య ప్రారంభం అయినాయి?
(A) రష్యా-భారత్
(B) నేపాల్-భారత్
(C) భారతదేశం-ఒమన్
(D) అమెరికా-ఒమన్
Ans:C

4) భారత్ ఏదేశంలో మూడో IT కారిడార్‌ను ప్రారంభించింది?
(A) రష్యా
(B) అమెరికా
(C) చైనా
(D) జపాన్
Ans:C

## జాతీయం

1) హెలికాప్టర్ గుర్తు ఏ పార్టీకి చెందినది?
(A) వైకాపా
(B) తెదేపా
(C) ప్రజాశాంతి పార్టీ
(D) BJUP
Ans:C

2) డిజిటల్ నాగరికతలో భారత్‌కు ఎన్నో స్థానం లభించింది?
(A) 6
(B) 5
(C) 8
(D) 7
Ans:D

3) తీరప్రాంతాల సీ విజిల్ నౌకాదళ విన్యాసాలు ఏదేశంలో నిర్వహించారు?
(A) రష్యా
(B) భారత్
(C) చైనా
(D) జర్మనీ
Ans:B

4) ఏ సం|| నాటికి UNO ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం ప్రకారం ప్రపంచంలో నగర జనాభాలో భారత్‌కు మొదటి స్థానం లభిస్తుంది?
(A) 2045
(B) 2060
(C) 2050
(D) 2025
Ans:C

5) భారతదేశంలో ఇటీవల ఏరాష్ట్రంలో మిగ్-21 యుద్ధ విమానం కుప్పకూలింది?
(A) గుజరాత్
(B) రజస్థాన్
(C) హర్యానా
(D) కేరళ
Ans:B

6) 20 రూపాయల నాణెంను ప్రధాని ఎక్కడ ఆవిష్కరించారు?
(A) ముంబాయి
(B) న్యూఢిల్లీ
(C) చెన్నై
(D) వారణాసి
Ans:B

## ఇతర రాష్ట్రాలు

1) ఇటీవల జరిపిన త్రవ్వకాల్లో హరప్పా శ్మశాన వాటిక ఎక్కడ బయల్పడింది?
(A) గుజరాత్
(B) రాజస్తాన్
(C) జమ్ముకశ్మీర్
(D) సిక్కిం
Ans:A

2) ఇటీవల ఎక్కడ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రారంభించారు?
(A) త్రివేండ్రం
(B) కొచ్చి
(C) తిరుచిరాపల్లి
(D) ఏదీకాదు
Ans:C

3) జల అమృత పథకాన్ని ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
(A) తమిళనాడు
(B) కేరళ
(C) కర్ణాటక
(D) తెలంగాణ
Ans:C

4) కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (CNG) వాహనాల వినియోగంలో దేశంలో ఏ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది?
(A) గుజరాత్
(B) మహారాష్ట్ర
(C) ఢిల్లీ
(D) కేరళ
Ans:C

5) 17వ లోక్‌సభ ఎన్నికలు ఎన్ని విడతల్లో జరుగుతాయి?
(A) 6
(B) 8
(C) 10
(D) 7
Ans:D

6) ఆగ్రా మెట్రో రైలు ప్రాజెక్టుకు ఎవరు శంకుస్థాపన చేశారు?
(A) రాష్ట్రపతి
(B) స్పీకర్
(C) ప్రధానమంత్రి
(D) ఉపరాష్ట్రపతి
Ans:C

## తెలంగాణ అంశాలు

1) తెలంగాణ విద్యుత్ తనిఖీ శాఖకు ఏ అవార్డు లభించింది?
(A) ఇండియన్ స్టాండర్డ్స్
(B) తెలంగాణ స్టాండర్డ్స్
(C) టాటా స్టాండర్డ్స్
(D) ప్రైవన్సీ
Ans:A

2) రామగుండం విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణకు ఎంత శాతం విద్యుత్‌ను కేంద్రం నిర్ణయించింది?
(A) 60%
(B) 85%
(C) 70%
(D) 90%
Ans:B

3) ఈక్రింది ఏ పట్టనంలో ఓలెక్ట్రా బస్ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు?
(A) హైదరాబాద్
(B) విజయవాడ
(C) భూపాల్
(D) కొచ్చిన్
Ans:A

4) ఈక్రిందివాటిలో దేనికి తెలంగాణలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు లభించింది?
(A) భరతనాట్యం
(B) కూచిపూడి
(C) కోలాటం
(D) ఏదీకాదు
Ans:C

5) ఆదాయ వ్యయాలపై ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ జరిపిన విశ్లేషణలో దేశంలో అత్యధిక మిగులు ఆదాయం ఉన్న రాజకీయ పార్టీ ఏది?
(A) వైకాపా
(B) తెదేపా
(C) తెరాస
(D) అకాళీదళ్
Ans:C

## ఆంధ్రప్రదేశ్ అంశాలు

1) ఏపీలోని ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ 53వ బెటాలియన్‌ను ఎక్కడ ప్రారంభించారు?
(A) కనిగిరి
(B) కుప్పం
(C) చంద్రగిరి
(D) కలికిరి
Ans:D

## క్రీడలు

1) అంతర్జాతీయ టోర్నమెంట్ GB బాక్సింగ్ టోర్నీలో భారత్‌కు ఎన్ని స్వర్ణాలు సాధించింది?
(A) 1
(B) 2
(C) 3
(D) 4
Ans:A

2) 2022వ సం||లో జరిగే 19వ ఆసియా క్రీడలు ఏదేశంలో జరుగుతాయి?
(A) రష్యా
(B) భారత్
(C) చైనా
(D) బ్రిటన్
Ans:C

## ఎకానమీ

1) 2019వ సం||లో ఏ తేదీ వరకు GST వార్షిక రిటర్న్‌ల గడువు పొడిగించింది?
(A) మే 30 (2019)
(B) జులై 30 (2019)
(C) జూన్ 30 (2019)
(D) ఏప్రిల్ 30 (2019)
Ans:C

2) గ్రాట్యుటీ పన్ను మినహాయింపు పరిమితిని ఎన్ని లక్షల రూపాయల వరకు రెట్టింపు చేసింది?
(A) రూ. 10 లక్షలు
(B) రూ. 30 లక్షలు
(C) రూ. 20 లక్షలు
(D) రూ. 5 లక్షలు
Ans:C

3) ప్రపంచ GDPని ఆర్థిక సహకార - అభివృద్ధి సంస్థ (OECD) ఎంత శాతానికి తగ్గించింది?
(A) 3.5
(B) 3.3
(C) 4.5
(D) 5.6
Ans:B

## సైన్స్ & టెక్నాలజీ

1) పినాక రాకెట్ పరీక్ష ఏరాష్ట్రం నుండి జరిగింది?
(A) పంజాబ్
(B) జమ్ముకశ్మీర్
(C) రాజస్తాన్
(D) గుజరాత్
Ans:C

## సమావేశాలు

1) 7వ వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్ ఎక్కడ జరిగింది?
(A) కెన్యా
(B) సూడాన్
(C) దుబాయ్
(D) ఇరాన్
Ans:C

2 4వ అగ్రి లీడర్‌షిప్ సమ్మిట్-2019 ఎక్కడ జరిగింది?
(A) పనాజీ
(B) గాంధీనగర్
(C) హర్యానా
(D) ఛత్తీస్‌గడ్
Ans:C

3) 4వ ఇండియా-ASEAN Expo సమ్మిట్ ఎక్కడ జరిగింది?
(A) ముంబాయి
(B) కలకత్తా
(C) ఢిల్లీ
(D) చెన్నై
Ans:C

4) పాకిస్తాన్‌లో సెనేట్ సమావేశానికి సారథ్యం వహించిన తొలి హిందూ మహిళా సెనేటర్ ఎవరు?
(A) కృష్ణకుమారి కొహ్లి
(B) రాజకుమారి కొహ్లి
(C) రాజేశ్వరి దేవి
(D) ఈశ్వరి దేవి
Ans:A

5) పరాగ్వే అధ్యక్షుడి పేరు?
(A) మారియో అబ్దో బెనిటెజ్
(B) మాక్రిస్ మారో
(C) జాక్రిస్‌గురె
(D) ఫెనిక్స్ రాలీ
Ans:A

## అవార్డులు

1) ఎంతమందికి ఇస్రో పురస్కారాలు ప్రధానం చేశారు?
(A) 100
(B) 90
(C) 96
(D) 88
Ans:C

2) 2019 సంవత్సరానికి అమర రాజాకు ఏ పురస్కారం లభించింది?
(A) CII
(B) ACI
(C) ADB
(D) ఏదీకాదు
Ans:A

3) 2019 సం||నికి హ్యారీ హాట్రీ డిస్టింగ్యూష్డ్ పర్ఫార్మెన్స్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీస్ అవార్డు ఎవరికి లభించింది?
(A) ప్రజాపతి త్రివేది
(B) రాంవిలాస్
(C) రాకేశ్‌శర్మ
(D) ఏదీకాదు
Ans:A

4) ఈక్రింది ఏ సంస్థకు ఇండియాస్ బెస్ట్ కంపెనీ అవార్డు - 2018 లభించింది?
(A) సింగరేణి
(B) NTPC
(C) NHPC
(D) ఏదీకాదు
Ans:A

5) ఈక్రింది వారిలో ఎవరికి నారీశక్తి పురస్కారాలు లభించాయి?
(A) రాధాదేవి
(B) శాంతి
(C) A & B
(D) ఏదీకాదు
Ans:C

6) కడప యోగి వేమన విశ్వవిద్యాలయం మెటీరియల్ సైన్సు అండ్ నానో టెక్నాలజీ ఆచార్యులు ఎంవీ శంకర్‌కు ఏ అవార్డు లభించింది?
(A) లండన్ సీకెం పురస్కారం
(B) న్యూయార్క్ సీకెం పురస్కారం
(C) జపాన్ సీకెం పురస్కారం
(D) పైవన్నీ
Ans:A

7) ఉపరాష్ట్రపతి ఏ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు?
(A) యూనివర్సిటీ ఆఫ్ పీస్
(B) యూనివర్సిటీ డీస్
(C) సెంట్రల్ యూనివర్సిటీ
(D) కోస్టారికా యూనివర్సిటీ
Ans:B

8) 2018 సంవత్సరానికిగాను చమేలీ దేవి జైన్ అవార్డుకు ఎవరు ఎంపికయ్యారు?
(A) ప్రియాంక చోప్రా
(B) ప్రియాంక దూబే
(C) ప్రియాంక
(D) అనుమోలీ దేవి
Ans:B

9) ఈక్రింది ఏ విమానాశ్రయానికి ఉత్తమ విమానాశ్రయ అవార్డు లభించింది?
(A) కలకత్తా
(B) ముంబై
(C) చెన్నై
(D) ఢిల్లీ
Ans:B

## నియామకాలు

1) సి లాల్సాటా ఏ రాష్ట్రానికి మొదటి లోకాయుక్త ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు?
(A) మహారాష్ట్ర
(B) త్రిపుర
(C) మిజోరాం
(D) నాగాలాండ్
Ans:C

2) యాక్సిస్ బ్యాంకు కొత్త ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
(A) రాకేష్ మఖీజ
(B) రాంప్రసాద్
(C) ముఖర్జీరావు
(D) ఏదీకాదు
Ans:A

3) పెప్సికో సంస్థకు చెందిన చిరుతిళ్ల బ్రాండ్ కుర్‌కురే మసాలా మంచ్‌కి ప్రచారకర్తగా ఎవరు వ్యవహరిస్తున్నారు?
(A) అనుష్క
(B) త్రిష
(C) తమన్నా
(D) సమంత
Ans:D

4) Mohammad Shtayyeh ఏ దేశానికి ప్రధానమంత్రిగా ఉన్నారు?
(A) పాలస్తీనా
(B) పాకిస్తాన్
(C) ఇరాన్
(D) ఇరాక్
Ans:A

5) రాష్ట్ర వినియోగదారుల వివాద పరిష్కార కమీషన్ అధ్యక్షునిగా ఎవరిని నియమించారు?
(A) సునీల్ రెడ్డి
(B) సునీల్ చౌదరి
(C) ప్రభాకర రావు
(D) ఏదీకాదు
Ans:B

6) జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
(A) జస్టిస్ బాబ్డే
(B) సార్వనిత
(C) ఫణి భూషణ్
(D) విజయానంద్
Ans:A

7) కేంద్ర ఆర్థికశాఖ నూతన కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?
(A) మనేంద్ర సింగ్
(B) సుభాష్ చంద్ర గార్గ్
(C) ఉషారాణి
(D) వెంకటేశ్వర్లు
Ans:B

8) UNO అభివృద్ధి కార్యక్రమం (UNDP) నకు నూతన అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
(A) పద్మాలక్ష్మి
(B) లక్ష్మివిలాస్
(C) ఉషా అగర్వాల్
(D) ఏదీకాదు
Ans:A

9) హిందూస్తాన్ జింక్ ఛైర్మన్‌గా ఎవరు నియమితుల్యారు?
(A) కిరణ్ అగర్వాల్
(B) అగ్నివేశ్ అగర్వాల్
(C) మజుందర్
(D) ఏదీకాదు
Ans:A

## రాజీనామాలు

1) రాజీనామా చేసిన ఫిన్లాండ్ ప్రధానమంత్రి పేరు?
(A) జుహ సిపిలా
(B) నినిస్టో
(C) సిల్వాసా
(D) దిస్‌లా
Ans:A

2) రాజశేఖరన్ ఏ రాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేయడం జరిగింది?
(A) నాగాలాండ్
(B) అస్సాం
(C) మిజోరాం
(D) త్రిపుర
Ans:C

## మరణాలు

1) ఇటీవల మరణించిన సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పేరు?
(A) రామస్వామి
(B) లోకోర్
(C) సిక్రి
(D) ఫణిభూషణ్
Ans:A

## ఇతర సమాచారం

1) ఏదేశం ఇటీవల స్టీఫెన్ హాకింగ్ పేరిట నాణేలను విడుదల చేసింది?
(A) అమెరికా
(B) రష్యా
(C) బ్రిటన్
(D) జర్మనీ
Ans:C

2) అత్యధిక వయస్కురాలిగా రికార్డు సృష్టించిన కానే తనకా ఏదేశానికి చెందిన వ్యక్తి?
(A) జర్మనీ
(B) జపాన్
(C) అమెరికా
(D) రష్యా
Ans:B

3) మహిళల 50 కిలోమీటర్ల నడక విభాగంలో ప్రపంచ రికార్డు సాధించిన లియు హాంగ్ ఏదేశస్తురాలు?
(A) జర్మనీ
(B) కెన్యా
(C) సూడాన్
(D) చైనా
Ans:D

## పుస్తకాలు

1) ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఏ ఇంజనీరింగ్ కాలేజీకి చోటు దక్కింది?

(A) మేఘా ఇంజనీరింగ్
(B) నిమ్రా ఇంజనీరింగ్
(C) ఆసియా ఇంజనీరింగ్
(D) ఏదీకాదు

Ans:A

## కమిటీలు

1) సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

(A) S.V.రమణ
(B) ఆనందరావు
(C) విఘ్నేశరావు
(D) బాపు-2

Ans:A

2) అయోధ్యపై సంప్రదింపుల కమిటీని ఏకోర్టు నియమించింది?

(A) అలహాబాద్ హైకోర్టు
(B) ఢిల్లీ హైకోర్టు
(C) సుప్రీంకోర్టు
(D) ఏదీకాదు

Ans:C

## డేస్ & డేట్స్

1) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఏరోజున జరుపుకుంటారు?

(A) మార్చి 8
(B) ఫిబ్రవరి 12
(C) మార్చి 9
(D) మార్చి 12

Ans:A